# సూర్య
నేటి దినపత్రిక

శనివారం
9 డిసెంబర్
2023
పేజీలు 8

గుంటూరు పల్నాడు




# నన్ను, ఎమ్మెల్యే కాసును
# మళ్లీ ఆశీర్వదించండి

- అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం
- సమస్యల పరిష్కారానికి ఇంటింటికి తిరిగాం
- అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఎన్నో విమర్శిస్తుంటాయి
- అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- ఎంపీ కృష్ణదేవరాయలు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ దీవించాలని నరసరావుపేట పి కృష్ణదేవరాయలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాచేపల్లి లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన షాది ఖానా ను శుక్రవారం ఎంపీ ఎంపీ కృష్ణదేవరాయలు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఎంపీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంగా నిరంతరం కృషి చేశామని, అభివృద్ధి లక్ష్యంగా ఇంటింటికి తిరిగామని ఎంపీ కృష్ణదేవరాయలు అన్నారు. పల్నాడు ప్రజలకు వైద్య సౌకర్యం దగ్గరలోనే ఉండాలన్న లక్ష్యంతో పిడుగురాళ్లలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కేంద్ర విద్యా మిగతా 3వ పేజీలో

# దశాబ్దమైనా విభజన హామీలను
# పట్టించుకోని కేంద్రం

- ఆంధ్రలో విద్యా సంస్థల అభివృద్ధిని పట్టించుకోని కేంద్రం
- ఏపీలో ఒక్క విద్యా సంస్థ కూడా శాశ్వత క్యాంపస్ లో నడుస్తున్న పరిస్థితి లేదు
- ఏపిలో 3 తప్పక.. ప్రతిపాదనలో ఉన్న మిగిలిన మెడికల్ కళాశాలల అభివృద్ధి లేదు
- రెండు-మూడేళ్ల నుంచి రూసా నిధుల వినియోగ శాతం దారుణంగా ఉంది
- కేంద్రియ విద్యాలయాల అభివృద్ధి లేదు
- పార్లమెంట్ లో ఆంధ్ర గళం వినిపించిన ఎంపీ కృష్ణ దేవరాయలు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా నేటి వరకు విభజన హామీలను పూర్తి చేయలేదని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యాసంస్థలపై ఆయన ఆంధ్రప్రదేశ్ వారిని వినిపించారు. రాష్ట్రం విభజన జరిగి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పై శీతకన్ను వేస్తోందన్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన విద్యా సంస్థల హామీలు నెరవేర్చలేదన్నారు. గిరిజన, మిగతా 3వ పేజీలో





రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తెనాలి నియోజకవర్గంలో తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చినప్పుడు చంద్రబాబు వేసిన ఒక జోక్‌కు పకా పక నవ్వుతున్న మాజీ మంత్రి తెనాలి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఆలపాటి నవ్వు చూసి చిరునవ్వు నవ్వుతున్న చంద్రబాబు. ఈ ఫొటో వైరల్‌గా మారింది.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో





# ఎన్నికల ముందు ముద్దులు
# తర్వాత గుద్దులు

- విర్రవీగితే ఇక ఉంది మూడు నెలలే
- తెలంగాణలో పరిస్థితి ఏమైందో ఒక్కసారి ఆలోచుంచు జగన్మోహన్ రెడ్డి
- 2014లో నష్టపరిహారం కింద రూ.10 వేలు ఇచ్చాం.. ఇప్పుడు ఎంత ఇస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే జైలుకి పంపుతున్నారు
- ఈ ప్రభుత్వం ఆదుకుంటే సరి లేదంటే మూడు నెలలు ఆగండి
- కౌలు రైతులకు చూస్తే కన్నీరొస్తుంది
- మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**తెనాలిరూరల్, మేజర్ న్యూస్**

జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు ముద్దులు పెట్టి తర్వాత పిడు గుద్దులు గుద్దుతున్నారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. రూరల్ మండలం నందివెలుగులోని నీట మునిగిన పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. కంచర్లపాలెం వద్ద మహిళలు గుమ్మడికాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు. అనంతరం మిగతా 3వ పేజీలో

## ఆరోగ్య ఖర్చుల కోసం... కలెక్టర్ శివశంకర్ రూ.1లక్ష వితరణ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: ఆరోగ్య ఖర్చుల నిమిత్తం బాధితురాలు కు జిల్లా కలెక్టర్ శివశంకర్ రూ. 1లక్ష ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే చిలకలూరిపేటకు చెందిన నంబూరు నాగ సత్యవాణి భర్త శివప్రసాద్ మరియు చిన్న కుమార్తె అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని వితంతువైన పెద్ద కుమార్తె తన వద్దనే ఉంటున్నదని ఆమెకు ఆరోగ్య రీత్యా ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ కు విన్నవించు కుంది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథం దృష్ట్యా తక్షణమే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని మీడియా పాయింట్ వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సభను జయప్రదం చేయండి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తారీఖున విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు సాతులూరి మరియదాసు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేసే ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులు పదో తారీకు జరగబోయే సభకు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## పార్టీ నాయకుల ఇరుముడి కార్యక్రమంలో కోడెల శివరామ్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకుల ఇరుముడి కార్యక్రమంలో సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ముఖ్య అతిథి గా పాల్గున్నారు . నరసరా వుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు గటుపల్లి అశోక్, మోదుగుల సుబ్బారావు ల ఇరుముడి కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా పాల్గొన యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజ లో పా ల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పురపాలక సంఘ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారం, చీరలు మరియు టవల్స్ ను మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు కమిషనర్ ఇవి రమణబా బు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భముగా చైర్మన్ ఏసోబు, కమిషనర్ రమణ బాబు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు ఇతర బకాయిలు అన్ని సకాలములో అందజేయుట జరుగుతు oదని, పారిశుద్ధ్య కార్మికులు అందరూ శ్రద్ధగా పనిచేసి పట్టణాన్ని పరిశుభ్రముగా ఉండేలా కృషి చేయాలని కోరారు.

# పేదలకు సంక్షేమ - అభివృద్ధిని నిర్వీర్యం చేస్తున్న వైకాపా : కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ..... బీసీ సామాజక వర్గానికి సంబందించిన రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి.. అని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్, చంద్రన్న లు 34% రిజర్వేషన్లు అమలు చేస్తే... జగన్ రెడ్డి దానిని 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేసినటు వంటి జగన్ మోహన్ రెడ్డి కి బీసీ లు తగిన గునపాఠం నేర్పుతారని అయన అన్నారు.టీడీపీ హయాంలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3700 కోట్లు రుణాలుగా ఇస్తే.. వైకా పా ప్రభుత్వం లో 56 కార్పొరేషన్లు పెట్టి నిధులు ,విధులు లేకుండా కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసారు.వై కా పా ప్రభుత్వం లో పల్నాడు జిల్లా మాచెర్ల నియోజకవర్గానికి సంబం ధించిన తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతు కోసి హత్య చేశారు. జంగమేశ్వర పాడులో అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామం నుండి తరిమేసి, వివాహం కోసం వచ్చిన కంచర్ల జల్లయ్య ను దారికాచి రాళ్ళు, రాడ్లతో కొట్టి చంపారు ఈ విధంగా రాష్టంలో షుమారు 76 మంది బీ సీ నేతలను హత్య చేసారని మరియు బీ సీ ల పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అమలు చెయ్యలేని పధకాలు ప్రకటించడం ప్రజలను మభ్య పెట్టడం జగన్ కు వెన్న తో పెట్టిన విద్య అని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.పేదల కుటుంబంలో జరగరానిది జరిగితే ఆదుకోవడానికి చంద్రబాబు అమలు చేసిన బీమా పధకం ద్వారా 2 నుండి 5 లక్షల రూపాయల వచ్చేవని, అది కూడా రద్దు చేసిందని అన్నారు.గత టీ డీపీ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన మరియు ముస్లిం మైనార్టీ వర్గాల విదేశీ విద్యకు ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ఖర్చు చేయగా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఒక్కరినీ కూడా విదేశాలకు పంపలేదన్నారు. ముస్లి ం మైనారిటీలకు హామీ ఇచ్చిన ఇస్లామిక్ బ్యాంక్ ఊసే ప్రభుత్వం మరిచి పోయిందన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించినశాస్త్రవేత్తలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేనేజర్‌న్యూస్: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, లాం ఫాం నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలు డా . బి శ్రీకాంత్, డా. వై. పుష్ప రెని, మిచాంగ్ తుఫాన్ వర్షాల దృష్ట్యా సత్తెనపల్లి మండలం లోని, నందిగామ, కంటిపూడి కట్టమూరు గ్రామాల పరిధిలోని వర్షాలకు దెబ్బతిన్న మిరప, ప్రత్తి, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ... మిరప పొలంలోని నీరు బయటకు వెళ్ళబెట్టి ఎకరాకు 50కేజీల యూరియా, 25కేజీల పోటాష్ ఎరువులను, 200కేజీల వేప పిండి ఎండగా ఉన్నపుడు పొలంలో చిమ్ముకోవాలని సూచించారు. తేమలో ఎరువులు చిమ్మినట్లైతే మొక్క పోషకాలు సరిగా తీసుకోలేవు. వర్షాలు తగ్గిన తర్వాత అంతర కృషి చేసుకోవాలని సూచించారు. మిరప పంటలో వడలిన మొక్కలకు 5గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మిరప పంటలో ఆకు మచ్చ, కాయ కుళ్లు నివారణ కు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఎకరాకు 600 గ్రాములు, స్ట్రెప్టో సైక్లిన్ 20 గ్రాములు, లేదా కార్బెండిజమ్ 500గ్రా. కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎకరాకు 1 కేజీ మల్టీ కె. పిచికారీ చేయడం ద్వారా పైరు కు తెగుళ్లను తట్టుకొనే శక్తి వచ్చి నాణ్యమైన దిగుబడులు వస్తాయని అన్నారు. శనగ లో ఇనుప ధాతు లోప నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ 5గ్రాంసిట్రిక్ యాసిడ్ 0.5గ్రా మరియు యూరియా 20గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి అదే విధంగా వారం రోజుల తర్వాత 19.19.19 లేదా, పొటాషియం నైట్రేట్ పై పాటుగా పిచికారీ చేయాలి అని సూచించారు. వరి పంటలో కోత కోసిన గింజ తడిచినట్లైతే మొలకెత్త కుండ ఉండటానికి 5%ఉప్పు ద్రావణాన్ని పనలపై చల్లు కోవాలని వారు, రైతులకు సూచించారు.

## కులమతాలకు అతీతంగా కార్తీక వనసమారాధన



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం లో శరభయ్య హైస్కూల్ గ్రౌండ్ లో కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం కుల మతాలకు అతీతంగా కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించటం జరుగుతుందని కోడెల శివరాం కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో సినీ గాయకులు, సినీ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు.మహిళలకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయడమైనది అన్నారు.కావున సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డాక్టర్ కోడెల గారి అభిమానులు,కులమతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనిడాక్టర్ కోడెల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి,రూరల్ మండలం హాస్పటల్ కమిటీ అధ్యక్షుడు బాదర బోయిన వెంకట్రావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ అధ్యక్షులను జయప్రదం చేయండి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజవర్గ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరావతిలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి భవిష్యత్తు తరాలకు దోహదపడతాయని ఆలో చించి అగ్రిగోల్డ్ సంస్థలో దాచుకున్న సొమ్మును కంపెనీ దారులు గద్దల్లా తన్నుకెళ్ళిపోవడంతో నిరాసులైన బాధితు లకు తోడుగా నిలచింది అగ్రిగోల్డ్ అసోసియేషన్ . ఈ సందర్భంగా గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బాధితు లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమరావతిలోనే బస్టాండ్ సెంటర్లో బిఆర్ అంబేద్కర్ విగ్రహ సమీపంలో అగ్రిగోల్డ్ బాధితుల ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాష్ట్ర సిపిఐ సహకార దర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు తో పాటు అగ్రిగోల్డ్ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించే ఈ దీక్షలకు అగ్రిగోల్డ్ బాధితులు సకాలంలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ముడేల



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలని మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వరరెడ్డి,ఎంపిడిఓ జి కాశయ్య సందర్శించి మెనూ ప్రకారం భోజనాలు అందిస్తునారో లేదో అని పాఠశాల విద్యార్థులడిగి తెలుసుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ని,వంటవారిని పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ఆదేశించారు.అలాగే విద్యార్థులకు వడ్డీస్తున్న వంటకాలు తనికీ చేసి,భోజనాలు చేసి బాగానే ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పందిటివారిపాలెం ఎంపీటిసి కె కోటేశ్వరరావు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బండి రామిరెడ్డి,జూలకల్లు మాజీ సర్పంచ్ లంజపల్లి అంకారావు,జెయస్ యస్ ల కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి,వైసిపి నాయకులు ముడేల శ్రీనివాసరెడ్డి,జూలకల్లు సుభాని, అక్కినపల్లి రమేష్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: నేడు పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జాతీయా లోక అదాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి మురళి గంగాధరరావు పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులకు సంబంధించి రాజీ పడదగిన వారు శనివారం ఉదయం 9 గంటలకు కోర్టు హాలు నందు హాజరు కావాలని కోరారు. అలాగే శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహాన్ని న్యాయమూర్తి మురళీ గంగాధరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని విద్యార్థినిలను పలకరించి వారికి అందజేస్తున్న వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. గత రెండు రోజుల క్రితం వసతిగృహంలో విద్యార్థినిలకు సక్రమంగా ఆహారం అందించడం లేదన్న వార్త వెలువడిన నేపథ్యంలో ఆయన మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు తో కలిసి వసతి గృహాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు.

# దశాబ్దమైన విభజన హామీలను పట్టించుకోని కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

ఐఐటీ, ఎన్ ఐటీ, ఐఐఎం, ఐఐ ఎస్ఈ ఆర్ ఐపిఆర్ వంటి విశ్వ విద్యాలయాలు ఇచ్చినప్పటికీ ఒక్క సంస్థ కూడా శాశ్వత క్యాంపస్లో పనిచేస్తున్న పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి లో వేగంగా ముందుకు సాగడం లేదని ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కేంద్రాన్ని ప్రశ్నించారు. సమ్మక్క సారక్క పేరుతో తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు బిల్లును వైసీపీ స్వాగతిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినా.. ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదన్నారు.రాష్ట్రం ప్రతిపాదించిన 13 కొత్త వైద్య కళాశాలల్లో 3 మెడికల్ కాలేజీ లు తప్పక.. మిగతావన్నీ ప్రక్రియలో ఉన్నాయన్నారు. నెల్లూరులో రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కూడా నెల్లూరులో ఏర్పాటుకు హామీ ఇచ్చారన్నారు. ఎప్పుడు అడిగినా డిపిఆర్ స్థితిలోనే ఉందని అంటున్నారని కృష్ణదేవరాయలు అన్నారు. సంస్థల, యూనివర్శిటీల అభివృద్ధి విషయంలో.. కొత్తవాటికి అంటే నిధులు ఇవ్వడానికి కొంత సమయం పడుతుంది.. కానీ ఉన్న వాటికి నిధుల సంగతేంటి? అని ప్రశ్నించారు. రూసా (రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభయాన్) నిధులు.. గత నాలుగేళ్లలో వినియోగం దారుణంగా ఉందన్నారు. భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఈసిఐ) ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల కు ఊతం ఇస్తామన్నారు. కానీ ఏం జరిగింది? 2015-23 మధ్యలో గతం కంటే ప్రైవేట్ విద్యాసంస్థలు శాతం 47 శాతం పెరిగింది. అదేవిధంగా, 2015-16లో కేవలం 43 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఉండగా, 2019-20లో కేంద్రీయ విశ్వవిద్యాలయాల సంఖ్య 48కి చేరగా.. అది కేవలం 12 శాతం మాత్రమే పెరిగిందన్నారు. ఇలా ఎందుకు జరుగుతుందని ప్రసంగించారు.హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ (హెఫా) విషయం లో కేంద్ర ప్రభుత్వం మాయాజాలం చేస్తుందని విమర్శించారు. దీని కింద నిధులు ఐఐటీలకు మాత్రమే ఇస్తున్నా రన్నారు. ఎన్ఐటీఎస్, సెంట్రల్‌కు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? ఇది రుణం మరియు గ్రాంట్ కాదా? అని ప్రశ్నించారు. గత రెండేళ్లలో విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సంఖ్య గణనీయం గా పెరిగింది.. నాలుగు-ఐదేళ్ల వరకు పెరుగుతూనే ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులు కేవలం చదువుకోసమే కాకుండా తమ జీవనశైలి కోసమే అక్కడికి వెళ్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడుతున్న పరిస్థితుల్లో ఇలాంటి స్థితి ఎందుకు వస్తుందో పునఃపరిశీలించాలని విద్యాసంస్థలపై జరిగిన చర్చపై పార్లమెంట్లో ఎంపీ కృష్ణదేవరాయలు సుదీర్ఘంగా మాట్లాడారు.

# ఎన్నికల ముందు ముద్దులు తర్వాత గుద్దులు

(మొదటి పేజీ తరువాయి)

ఆటోనగర్ వద్ద మిల్లు యజమానులు విద్యుత్ బిల్లు ఎక్కువ వస్తుందని వాపోయారు. సోమసుందరపాలెం రైతులు తడిచిన వరి కొంకేలను చూపించి బాధపడ్డారు.వివిఎస్ఆర్ కళాశాల ప్రాంగణం ఎదురు,మార్కెట్ సెంటర్ వద్ద పలు సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముద్దులు పెట్టి తర్వాత పిడు గుద్దులు గుద్దుతున్నారని జగన్మోహన్ రెడ్డి విర్రవీగితే ఇక మిగిలింది మూడు నెలలేనని తుఫాన్ బాధితులను పరామర్శించకుండా గుడుల దర్శనాలకు వెళ్తున్నారని బాధితులను ముందు పరామర్శించడానికి మేము వెళ్తే ప్రభుత్వంపై బురద జల్లడానికి వెళ్లారని అంటారని వెళ్లలేదని ఎంతగా చూసిన వారు రకపోయే సరికి రావాల్సి వచ్చిందన్నారు.రైతులు ఎలాంటి బాధ పడనవసరం లేదని ఈ ప్రభుత్వం ద్వారా న్యాయం జరగకపోతే రాబోయే మూడు నెలల్లో నష్టపోయిన ప్రతి ఒక్క రైతును నేను ఆదుకుంటానని తెలంగాణలో విర్రవీగితే పరిస్థితి ఏమైందో ఒక్కసారి గుర్తుచేసుకోవాలన్నారు. ప్రశ్నించి మాట్లాడిన ప్రతి ఒక్కరికి ఇబ్బందులకు గురిచేస్తున్నారని నాతో పాటు మీరు మాట్లాడిన జైల్లో పెడతారన్నారు.ఇలాంటి రాక్షస పాలనను అంతమొదించేందుకు నాకు మీరు సహాయం చేయాలన్నారు.నష్టపోయిన రైతుకి 2014లో ఇన్పుట సబ్సిడి కింద రకరాకు రూ.10 వేలు ఇచ్చామని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.రైతులందరు ఆనందంగా ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతకుముందు చాలా తుపాన్లు చూశానని హుదూద్ తుపాన్, తల్లి ఈ తుఫాన్ లు కాకినాడ కొన్ని జిల్లాలకే పరిమితమైందని కానీ ఈ తుఫాన్ రాష్ట్రమే కాకుండా మిగిలిన రాష్ట్రాల్లో కూడా ఇబ్బంది పెట్టిందన్నారు. చేతికి పంట వచ్చే సమయానికి నీళ్ల పాలైందని వాపోయారు. ఈ తుపాన్ వల్ల కౌలు రైతులు బాగా నష్టపోయారని ఎకరాకు కౌలు రూ.25 వేలు ఇవ్వాలని, దానికి పెట్టుబడి రూ.30 వేలు పెట్టాలని కౌలు రైతులకు చూస్తుంటే బాదేస్తుందన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం విఫలమైందని, డ్రైనేజ్‌లు అస్తవ్యస్తంగా ఉన్నాయని కాలువలు తవ్వకుండా ఉంటే మురుగు కాలువలో నీళ్లు పొలాలలోకి పోతున్నాయని ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఫసల్ పథకం పంట నష్ట భీమా అనే పథకం ద్వారా కొంత కేంద్ర ప్రభుత్వం కొంత రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ,తాడికొండ శాసన సభ్యులు శ్రీదేవి, నన్నపనేని రాజకుమారి, పిల్లి మాణిక్యరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
- ఓటు హక్కు అవగాహనపై ర్యాలీ నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అనేక విధాలైన అవగాహన కార్యక్రమాల ద్వారా గుంటూరు జిల్లాలో అర్హత కలిగిన పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా జిల్లాలోని స్వీప్ నోడల్ ఆఫీసర్స్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులతో యువ ఓటర్ల (18 సం. వయస్సు గల వారు) నమోదు కొరకు స్వీప్ ప్రోగ్రామ్ పై గుంటూరు కలెక్టరేట్ నుండి రమేష్ హాస్పిటల్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారితో కలసి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ర్యాలీ అనంతరం రమేష్ ఆసుపత్రి కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి ఓటు హక్కు పై నినాదాలు చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరీ రివిజన్ జరుగుతుందని ముఖ్యంగా ఈ సంవత్సరం జరిగే సమ్మరీ రివిజన్ ప్రత్యేకత ఏమిటంటే 2024 మార్చి, ఏప్రిల్ మాసాలలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని, ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఒక్కరూ కూడ మిగిలి పోకూడదన్నారు. ఈ మధ్య కాలంలో నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి ఎవరైతే ఓటరుగా నమోదు కాలేదో, వారిని ఓటరుగా నమోదు చేయించడం జరిగిందని, ఓటరు లిస్ట్ లో వున్న అడ్రసులో కాకుండా వేరే ప్రదేశంకి



వెళితే ఆ ప్రదేశంలో ఓటరుగా నమోదు చేయడం, ఓటరు వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సవరించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారు లేదా 2024 జనవరి 1 కి 18 సంవత్సరలు నిండబోతున్న వారు, అలాగే 1 ఏప్రిల్ , 1 జూలై , 1 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండబోతున్న వారిని (ప్రాస్పెక్ట్ ఓటర్లను) ఓటరుగా నమోదు చేయడం ప్రధాన ఉద్దేశమన్నారు. భారత దేశం అత్యధిక జనాభా కల్గివున్న అతి గొప్ప ప్రజాస్వామ్య దేశమని, అతి గొప్ప రాజ్యాంగం కలిగి వున్నదన్నారు. గతంలో 21 సంవత్సరాల ఓటు హక్కును రాజ్యాంగ సవరణ ద్వారా 18 సంవత్సరాలకు తగ్గించ బడిందన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ సహకరించాలన్నారు. విద్యార్థి, విద్యార్థినిలు తమ ఓటు హక్కును ఎన్రోల్ చేసుకోవటమే కాకుండా వారి చుట్టు ప్రక్కల ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా ఓటు హక్కు కల్పించే విధంగా, అలాగే నమోదు అయిన తరువాత ఓటింగ్ రోజున ఓటు హక్కును వినుయోగించుకునేలా చూడాలన్నారు. అలాగే రాజకీయ పార్టీలు కూడా ఓటరు గా నమోదు చేయించడానికి లేదా ఓటును తొలగించడానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి దరఖాస్తును పరిశీలించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క అర్హత ఉన్న ఓటరును తీసివేయటం గాని, అర్హత లేని వ్యక్తిని ఓటరుగా నమోదు చేయటం గాని జరగదన్నారు. ప్రతి బుధవారం క్రమం తప్పకుండా 20 వారాలకు పైగా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారు లేవనెత్తిన ప్రతి అంశాన్ని, సమస్యను ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకువస్తు పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత గల అర్జీదారులు ఓటు నమోదు కొరకు సంబంధిత బూత్ లెవెల్ అధికారికి దరఖాస్తు అందజేయుట ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, వికలాంగుల , వయో వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్ సువార్త, డ్వామా పి.డి వెంకట శివరామి రెడ్డి, గ్రౌండ్ వాటర్ ఎ.డి వందనం, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శివ జ్యోతి, రెవెన్యూ దివిజనల్ అధికారి పి.శ్రీకర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కే.స్వాతి, గుంటూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ ప్రదీప్, డిసిపి కోటయ్య, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివ రావు, తూర్పు మండల తహశీల్దార్ నగేష్, కలెక్టరేట్ కో-ఆర్డినేట్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్.సి.సి విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎత్తిన జెండా దించకుండా ఏకతాటిపై సాగండి : అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికలు అయ్యేంత వరకు ఎత్తిన జెండా దించకుండా ఏక తాటిపై ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కీలక తరుణంలో ఓవైపు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తూ.. మరోవైపు దొంగ ఓట్లు తొలిగించే ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ మండల అధ్యక్షులు, బస్సుయాత్ర ఇన్‌ఛార్జ్‌లు, గృహసారధుల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రానున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ వాటిని ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. దేశంలోనే మరే ఇతర పార్టీకి లేనంత పటిష్టమైన పార్టీ యంత్రాంగం మనకుందని ఆయన తెలిపారు. అందుకే ప్రతి ఇంటికీ ఇటు ప్రభుత్వ పథకాలను, అటు పార్టీ కార్యక్రమాలను ఏకకాలంలో తీసుకు వెళ్ళగలుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. విజయవంతంగా జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమమే దానికి చక్కని నిదర్శనమని చెప్పారు. ఈ స్ఫూర్తిని మరింత నిబద్ధతతో కొనసాగించాల్సిన సమయం ఆసన్నమైందని లేళ్ళ అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. దాని కోసం ముందుగా బూత్ స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ పూర్తి చైతన్యంతో సమిష్టితత్వం పైరదర్శించాలని సూచించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో ఈనెల 24వ తేదీ లోపు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ లెవెల్ నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ మండల అధ్యక్షులు, బస్సుయాత్ర ఇన్‌ఛార్జ్‌లు, గృహసారధులు పాల్గొన్నారు.

# నన్ను, ఎమ్మెల్యే కాసును మళ్లీ ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలను తీసుకొచ్చామన్నారు. ఇంకా అనేకం రావాల్సి ఉందన్నారు. నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గం ను సుమారు 3740 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపిగా నేను, గురజాల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తించి మళ్లీ మమ్మల్ని ఆశీర్వదించాలని ఎంపీ కృష్ణదేవరాయలు ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీ వర్గాల సౌకర్యం కోసం కోటి రూపాయలతో షాదికాన నిర్మించడం జరిగిందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిజీవి కృష్ణారెడ్డి, జడ్పిటిసి మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానాయుడు జయశ్రీ, మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైసిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు



జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ కోట కృష్ణ, పట్టణ కన్వీనర్ టమాటా సుభాని,మున్సిపల్ మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైస్ ఎంపీపీ కందులు జాన్, జంపాల్ రెడ్డి, షేక్ సైదా, 11వ వార్డు కౌన్సిలర్ గురువులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా జగనన్న ప్రభుత్వం:మంత్రి రజిని

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్:అన్నదాతలకు అండగా ఉండటంలో ఈ దేశంలోనే జగనన్న ప్రభుత్వం ఆదర్శంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపా రు. మిచౌంగ్ తుపాను ధాటికి దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పరిశీలి ంచారు. నాదెండ్ల మండలం తూబాడు, గున్నవారిపాలెం, రాజుగారి పాలెం, బుక్కాపురం తదితర గ్రామాల పరిధిలో పంట పొలాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన ప్రతి సందర్భం లోనూ వెనువెంటనే నష్టపరిహారం అందజేశామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని తెలిపారు. మిచౌంగ్ తుపాను వల్ల పల్నాడు జిల్లా వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఒక్క చిలకలూ రిపేట నియోజకవర్గంలోనే మొత్తం 6470 హెక్టార్లలో పంట దెబ్బతిన్నదని వెల్లడించారు. మంచి శనగ, మిర్చి పంటలు తీవ్రంగా ప్రభా వితమయ్యా యని పేర్కొన్నారు. 1240హెక్టార్లలో మిరప, 4వేల హెక్టార్లలో మంచి శనగ దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక నివేదిక అందించారని వెల్లడించారు.



ఇంకా పూర్తి స్థాయిలో వివరాలు సేకరిస్తున్నారని వెల్లడించారు.

**మంచి శనగ విత్తనాలు ఉచితంగా పంపిణీ**

నియోజకవర్గంలో మంచి శనగ పంట మొలక దశలో ఉండగానే భారీ వర్షాలు వచ్చాయని తెలిపారు. బాధిత రైతులందరికీ వారం రోజుల్లో మళ్లీ ఉచితంగా శనగ విత్తనాలు పంపిణీ చేస్తా మని వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. మిర్చి, పత్తి ఇతర పంటలకు వాటిల్లిన నష్టాన్ని కూడా అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీలోగా నివేదికలు అందించాలని ప్రభుత్వం ఇప్పటికే అధి కారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు.

**అధికారులు, శాస్త్రవేత్తల పర్యవేక్షణలో....**

తుపాను వల్ల దెబ్బతిన్న రైతులకు నిరంతరం వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, లాం తదితర విభాగాల అధికారులు అందుబాటులో ఉం డాలని తాను ఇప్పటికే ఆదేశాలు జారీ చేశా నని పేర్కొన్నారు. ఆ మేరకు తుపాను ప్రారం భమైన నాటి నుంచి అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉన్నారని చెప్పారు. మిర్చి తదితర పంటలు ఉరకెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను లాం శాస్త్రవేత్తలు రైతులకు వివరిస్తున్నారని తెలిపారు. నష్ట పరిహారం నమోదులో ఎలాంటి అవకతవకలు ఉండటానికి వీల్లేదని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ మస్తానమ్మ, పల్నాడు జిల్లా వ్యవసాయ పరిశోధ కుడు రమేస్, ఉద్యానవనశాఖ అధికారి కిషోర్, నాదెండ్ల మండలం వ్యవసాయాధికారి హరి ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్ర సాద్,జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు, ఎంపీపీ తలతోటి రాణి,మండల అధ్యక్షు డు మద్దూరి కోటిరెడ్డి, సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, సర్పంచ్ గోళ్లమూడి కాసియ్య, పెరుమలపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బత్తుల సీతారామిరెడ్డి, గుర్రం ఉపేంద్ర,దాట్ల విక్రమ్ రాజు, సొలస భాస్క ర రెడ్డి, మాదం శ్రీనివాసరావు, గోపుఅంథోన్ రెడ్డి, ఏరువ వివేక్‌రెడ్డి, తలతోటి రత్తయ్య, ఏరువ సుంద రరెడ్డి, ఉయ్యూరు చిన్నపరెడ్డి తదితరులున్నారు.

## విజయవంతంగా బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: బాబు సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మం పట్టణంలో టీడీపీ నాయకులు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. పట్నంలోని ఆయా వార్డులలో వార్డు ఇంచార్జి, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని 16వ వార్డులో పార్టీ ఇంచార్జి జమ్మిచెట్టి రామకృష్ణ, పార్టీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు కనిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన మేనిఫెస్టోని వివరిం చారు. ఈ మేనిఫెస్టో ద్వారా రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతారని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేపట్టే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యక్రమాన్ని ప్రజలలోకి విజయవంతంగా తీసుకు వెళ్తున్నాం అన్నారు.

## ఘనంగా నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ వర్ధంతి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల శ్రీ సత్యసాయి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ 2 వ వర్ధంతి కార్యక్రమంను శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు ఉన్న నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్ మాట్లాడుతూ నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాచర్ల పట్టణంలో సత్యసాయి సేవా సమితిని ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలను చేశారని, సత్యసాయి విద్యావిహార్ ను స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందించారని, పేదవారి ఆరోగ్యం కోసం సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ఉచిత వైద్యాన్ని అందించారని, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సత్యసాయి సేవా సమితి సేవలు కొనసాగుతూనే ఉంటా యని వివరించారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపల్ వై రమా దేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి, డాక్టర్ బృంగా లక్ష్మీప్రసన్న, నిమ్మగడ్డ సురేఖ, పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నరసరావుపేట,మేజర్‌న్యూస్: రొంపిచర్ల గ్రామంలో మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి పాల్గొన్నారు. సెమి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ అడ్వాన్సా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ పడాల శివారెడ్డి,కాలవ రవి, మల్లెల అశోక్, గాబ్రియల్, పాలపర్తి వెంకటేశ్వర్లు, గుండాల వెంక టేష్, మండలంలోని పాస్టర్లు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం

నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఈ దేశం సాయుధ దళాల సేవలు మరి చిపోలేనివని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. శుక్రవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. నరసరా వుపేట కలెక్టర్ కార్యాలయంలో జరి గిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత సైనిక దళాలు, మొకాయవ్వని దీక్ష తో చూపిన దేశ భక్తి సాహసం, త్యాగాల పట్ల దేశం హరివిస్తుందన్నారు. పాకిస్తాన్, చైనా యుద్ధ సమయాలలోనూ, కార్గిల్ పోరాటంలో, బొంబాయి తాజ్ హెూ టల్ దూరాక్రమ సమయంలోను మరియు ప్రకృతి వైపరీత్యాల సమ యంలోను మన సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు, జాతి యావ త్తు అభినందిస్తుందని అన్నారు. ఎం

**జిల్లా సైనిక సంక్షేమ సంఘానికి విరాళాలు ఇవ్వండి జిల్లా కలెక్టర్ పిలుపు**



తో మంది సైనిక సహెూదరులు దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలు అర్పించి ఉన్నారు. కావున మనమం దరం వారికి ఎంతో ఋణపడి ఉన్నామన్నారు.అ సాహసోపేత వీర జవణులకు వందనం సమర్పిం చేం దుకు మరియు వారి కుటుంబా లకు చేయూత నిచ్చుటకు గాను మనం సాయుధ దళాల పతాక నిధికి విరి విరిగా విరాళాలు అందించాలన్నా రు. పల్నాడు జిల్లాలో కలెక్టర్ తన వంతు విరాళం అందించారు. జిల్లా లోని పౌరులను, వరపర వేత్తలను, పారిశ్రామిక దారులను, విధ్యా సంస్థలను విజ్ఞప్తి చేయు చున్నాను. మీరు అందించే విరాళాలను, డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, విజయవాడ పేరున చెక్కు/ డ్రాఫ్ట్ తీసి జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయము, గుంటూరు వారికి పంపవలసిందిగా కొరియు న్నారు. మాజీ సైనికుల సంక్షేమమున కు తోడ్పడవలసిందిగా కోరుచున్నా ను.దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలు అర్పించిన సైనిక కుటుంబాలకు అనగా 03 యుద్ధ వితంతువులకు, 01 వీర మాతకు ఇంటి స్టలము పట్టా 300 చదరపు గజాలు (06 సెంట్లు) ఇచ్చి శాలువాతో సత్కరించా రు. ఈ కార్యాలయములో జిల్లా జా యింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, డిఆ ర్వో వినాయకం, పల్నాడు జిల్లా సైని క సంక్షేమ అధికారిని గుణశీల పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయం ప్రతి పంటకు ఎకరానికి 50000 రూపాయలు అందించాలని పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అకాల వర్షానికి నష్టపోయిన అరటి మిర్చి ప్రతి వరి మినప అనేకమైన పంట ల్లో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని మన నాయకుల కోరారు.. ఈ కార్యక్ర మంలో నందిగం ఆశీర్వాదం నల్ల మేకల వెంకటేశ్వర్లు బత్తుల శ్రీనివాసరావు మొక్కపాటి గిరిబాబు పెనుగండ్ల కోటయ్య బాలనేని సదాశివరావు షేక్ కాసుల షేక్ ఖాజావలి గుడిటి ఇజ్రాయిల్ రేపూడి తామస్ యేసు పోగు నాగయ్య సంది పోగు కిరణ్ కోట చంటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రూ.10 వేలు విలువ శానిటైజర్ అందజేత

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం 10 వేల రూపాయలు విలు వగ ల శానిటైజర్స్ వారి మిత్రులు తొమ్మండ్రు రవి సహాయంతో హాస్పిటల్ కి అందజేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ల్యాబ్ కి సుమా రు 400 మంది టెస్టులు నిమిత్తం వస్తుంటారని, హాస్పటల్ ల్యాబ్‌లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్ కి శానిటైజర్స్ ఎంతో అవసరం ఉందని, మే ము అడగ్గానే స్పందించి పదివేల రూపాయలు విలువ గల శానిటై జర్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.డాక్టర్ సుమిత్ర మాట్లాడు తూ... హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఎంతో సేవా దృక్పథంతో పని చేస్తుంద న్నారు. అవసరాలు తీరుస్తూ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకు న్నారని కొత్త రామకృష్ణ ని అభినందించారు.కార్యక్రమంలో లాబ్ టెక్నీషియన్ ఆలీ, ల్యాబ్ టెక్నీషియన్ చందు, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ పాల్గొన్నారు.



# ఉరి తాళ్లతో రైతులు నిరసన



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుఫాను ప్రాంతాల పర్యటనలో రైతులు సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం మంగళగిరి నుండి తెనాలి వెళ్లే మార్గంలో రేవెం ద్ర పాడు వద్ద ఉరిత్రాళ్లతో రైతులు నిరసన తెలిపారు. దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు వద్ద నిరసన తెలుపుతున్న రైతులను నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు .గ్రామమునకు చెందిన వాసిరెడ్డి శ్రీనివాసరావు, కోటయ్య ,భాషా తదితర రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఇంతవరకు పంట నష్టపోయిన వివరాలు తెలుసుకునేందుకు రాలేదని వాపోయారు. పుస్తెలు తాకట్టుపెట్టి పంటలను సాగు చేయగా విధి వక్రీకరించి తుఫాను తాకిటికి పంటలు నీట. మనిగాయంటూ బోరున. విలపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎకరాకు పంట నష్టపోయిన రైతుకు 30,000 అందించారని, నేడు వైసిపి ప్రభుత్వం 20,000 కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు .ఈనాటికీ కౌలు రైతు కార్డులు కూడా ఇవ్వలేదంటూ వాపోయారు .గడిచిన నాలుగేళ్లలో కాలువలో పేరుకుపోయిన గుప్పెడు మట్టిని బయటకు తీయలేదని ,తద్వారా నీరు పారుదల గాక వర్షాలు సకాలంలో రాక, వేలాది రూపాయలు పెట్టుబట్టి ,బోర్లను ఆశ్రయించి సాగుచేసిన తుఫాను దెబ్బకు పూర్తిగా నష్టపోయామంటూ చంద్రబాబు దృష్టికి తెచ్చారు. మీరు వస్తేనే మాకు న్యాయం జరుగుతుందని, మీ ప్రభుత్వమే రావాలని, మీరే న్యాయం చేయాలంటూ ఉరి తాళ్లతో నిరసన తెలిపారు .నిరసన తెలుపుతున్న రైతులను ఉద్దేశించి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తుఫాన్ బాధిత ప్రాంతాల పర్యటనకు వస్తున్నానని హడావుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ బయలుదేరారన్నారు . రైతుల కష్టాలు తెలుసుకునే మంత్రులు ఎక్కడున్నారో తెలియదని, పంట నష్టపరిహారాన్ని దేశం పార్టీ హయాంలో పెంచుకుంటూ వెళ్తే జగన్ తగ్గించారని చంద్రబాబు అన్నారు. కనీసం పంట బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. దైర్యం గా ఉండాలని ,రైతులు అధైర్య పడవద్దు అని ప్రజల కష్టాలు ఇక ముచ్చటగా మూడు నెలలే అంటూ రైతులను ఓదార్చారు .చంద్రబాబు వెంట మాజీ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ ,పోతినేని శ్రీనివాసరావుతోపాటు నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాపుణ్య కార్యం : తులసి ధర్మచరణ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు ఏదోక సమయంలో రక్తం దానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. శుక్రవారం స్థానిక లక్ష్మీపురం హెచ్ డి ఎఫ్ సీ బ్యాంక్ లో వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి రోహిణి కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తులసి ధర్మచరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ హెచ్ డి ఎఫ్ సీ బ్యాంక్ వారు ప్రతి ఏడాది డిసెంబర్ 8వ తేదీన ఈ బ్లెడ్ క్యాంపు నిర్వహించడం, సేకరించిన బ్లెడ్ ను ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రభుత్వాధిరత బ్లెడ్ బ్యాంకులకు పంపడం చాలా మంచి విషయమని తెలిపారు. మన దేశంలో 37 శాతం మంది మాత్రమే రక్తదానం చేయడానికి అర్హులని, వారిలో ప్రతి సంవత్సరం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే రక్తదానం చేస్తున్నారని తెలిపారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి అరి, రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే అని అన్నారు. రక్తదానం చేయడం వలన బరువు తగ్గడంలో సహాయపడుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటి వైస్ ప్రెసిటెంట్ కే. తారకరామారావు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ బీ. అరుణ్ కుమార్ , పి. యువటూరి, మేనేజర్ బీ. వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఐడియాలతోనే జీవితంలో మార్పు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జీవితంలో ఎవరైనా మార్పుతో పాటు అభివృద్ధి చెందాలనుకుంటే కొత్త ఐడియాలతోనే సాధ్యమని విజయవాడలోని ఎస్‌టీపీఐ జాయింట్ డైరక్టర్ బీ.వినయ్ కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్ వారు న్యూఢిల్లీలోని డీఎస్‌టీ ఆర్థిక సహాయంతో " వీఐఐఐఎస్‌ఏ (విజ్ఞాన్స్ ఇన్నోవేషన్, ఇగ్నిషన్ అండ్ ఇంకుబేషన్ ఫర్ స్టార్టప్ యాక్సిలరేషన్) టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్ స్టార్టప్ ఫండింగ్ ఏంజెల్ ఇన్వెస్టర్స్ అండ్ వెంచర్ క్యాపటలిస్ట్స్) సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు 12 రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 30 స్టార్టప్ కంపెనీలు హాజరయ్యా యి. ఈ 30 కంపెనీలు ప్రారంభించాలను కుంటున్న వివిధ రకాల స్టార్టప్ కంపెనీల ఐడియాలను ఈ సదస్సులో తెలియజేసారు. ఉత్తమంగా ఉన్న స్టార్టప్ కంపెనీల ఐడియాలకు విజ్ఞాన్స్ టీబీఐ ఆర్థికంగా తోడ్పాటునందించనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడలోని ఎస్‌టీ పీఐ జాయింట్ డైరక్టర్ బీ.వినయ్ కుమార్ మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి ఎల్లప్పుడు ఆర్థిక తోడ్పాటును అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎవరికైనా కొత్త ఐడియాలు ఉన్నట్లైతే వాటిని వెంటనే అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి విడుదల చేయాలన్నారు. దేశంలో వివిధ రకాల ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను స్థాపిస్తేనే దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నికల్ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడలోని ఎస్‌టీపీఐ డెప్యూటీ డైరెక్టర్ డీ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న చిన్న ఆలోచనలకు టెక్నాలజీను జోడించడం ద్వారా పెద్ద బిజినెస్‌గా మార్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సత్గురు క్యాటలైజర్స్ సీఈవో పీ.గోపాల క్రిష్ణ, ఎండియా పార్టనర్స్ వెంచర్ క్యాపటలిస్ట్ రాఘవ గుప్త, సక్సీడ్ వెంచర్స్ ఏంజల్ ఇన్వెస్టర్ రుతిక్ జాదవ్, హైదరాబాద్ ఏంజల్స్ బోర్డ్ మెంబర్ సుబ్బారావు నీలంరాజు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫె సర్ పీ.నాగభూషణ్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేసిన తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: ఆడదాం ఆంధ్ర కార్యక్రమం అందరిదని యువత భవితకు బంగారు బాట వేయటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు శుక్రవారం ఆయన మేడికొండూరులో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని స్పోర్ట్స్ కిట్టును పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభగల యువతను గుర్తించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని నిర్ణయించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు ప్రతిభ కలిగిన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధితో పాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని తెలిపారు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా స్పోర్ట్స్ కిట్టును పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ మండల స్వప్న వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



పొన్నూరు మేజర్ న్యూస్ : దివ్యాంగులు సైతం అన్ని రంగాలలో అత్యున్నత ప్రతిభను కనబరుస్తున్నారని పొన్నూరు ఎంపీడీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రంలో శుక్రవారం పలు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను ప్రభుత్వం గుర్తించి విద్యా ,వైద్యం అందించటం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దివ్యాంగులను ప్రోత్సహిస్తూ సమాజంలో వారికి సమాన హెూదా కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎంఈఓలు రుద్రపాటి శోభాచంద్, శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ భవిత కేంద్రం కేంద్రాన్ని మండలంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి.విజయ కుమారి, శ్రీవాణి, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ప్రియదర్శిని, కేంద్రం సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 29 శాతం ఐ ఆర్ వెంటనే ఇవ్వాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ఈనెల 11వ తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ లో ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు ఐ ఆర్ 29% ప్రకటించాలనీ. ఏ పి జిఈ ఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు. చాంద్ బాష శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయములో జిల్లా చాంద్ భాషా పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 11 వతేదిన జరిగే రాష్ట్ర క్యాబినెట్ లో ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు ఐ ఆర్ 29% శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు పి ఆర్ సి కమిషన్ వేసి సుమారు 5 గడిచిన ఈరోజు వరకు ఐ ఆర్ ప్రకటన చేయకపోవడం చాలా శోచనీయం అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే. ఐ.ఆర్ పై క్యాబినెట్ లో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారుఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుకె.రవికుమార్ నగరశాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు నగర శాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ మరియు జిల్లా ఆర్గనైజింగ్కార్యదర్శి కరిముల్లాషాఖాదిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తో పంట పదిలం



మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో పంట పదిలంగా ఉంటుందని రిటైర్డ్ ఐఎఎస్ శ్యాముల్ అనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో పంట పోలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనంద కుమార్ మాట్లాడుతూ పెదవడ్లపూడి గ్రామంలో 6 ఎకరాలు లో వరిపంట ప్రకృతి వ్యవసాయ పద్దతిలో చేస్తున్నారు. దీని పరిశీలన నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించి, పంట నష్టపోకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. తుఫాన్ వలన పడించిన పంట పడిపోకుండా ఉన్న విషయంను రైతులు గమనించాలన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజక్ట్ మేనేజర్ రాజకుమారి , కుమార్ ఝాన్సీ , మాస్టర్ ట్రైనర్ నాగక్రిష్ణ, యూనిట్ ఇంచార్జ్ ఎం రాహేల్ రావు గ్రామ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహిళా రైతు ఆత్మహత్య - పంట నష్టమే కారణం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఆరుగాలాలు కష్టించి పండించిన పంట చేతికి దక్కకపోవడంతో పాపం... ఆ మహిళా రైతు కన్నీటి పర్యంతమైంది. పంట చేతికొస్తే తమ బాధలు తీరతాయని ఆనంద పడింది. అకాల వర్షం తుఫాన్ తాకిడికి పండించిన పైరు మట్టిలో కలిసిపోయింది. ఆ దుఃఖాన్ని మింగలేక గుంటూరు నగర శివారు బుడంపాడు గ్రామానికి చెందిన మైనేని మస్తానమ్మ (62) అనే మహిళా రైతు కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను, రైతులను కలవరపాటుకు గురిచేసింది. మస్తానమ్మ కుటుంబ సభ్యులు రెండు ఎకరాల మినుము మరికొంత పొలం కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశారు. తుఫాను వల్ల పంట మొత్తం కొట్టుకుపోయింది. ఆర్థిక భారం పెరగటంతో చేసేది లేక ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచన చేసింది. ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం గుంటూరు ఛానల్ వైపు వెళ్లింది. చెప్పులు విప్పి కాలువలోకి దూకింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 6,7 తేదీన గాలించారు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో అధికారులను ఆశ్రయించారు. వారి చొరవతో ఎన్డిఆర్ఎఫ్ బలగాలు రంగ ప్రవేశం చేశాయి. ఎట్టికెలకు శుక్రవారం అనంతవరప్పాడు లాకుల వద్ద మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గుర్తించాయి. అనంతరం మృతదేహాన్ని పోలీసులు శవ పరీక్ష కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలకు భర్త కోటేశ్వరరావు తో పాటుగా కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి వివాహం అయినది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల విడుదల చేయాలి




పొన్నూరు మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా నిలిచిపోయిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లాఅధ్యక్షులుకె.బసవలింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పొన్నూరు, కాకుమాను, పొన్నూరు టౌన్ మండల శాఖల శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అధితిగా పాల్గొన్న కె.బసవలింగారావు మాట్లాడుతూ149 నెలల డీఏ బాకాయులుచెల్లించాలని,సరెండర్ లీవ్ ఎన్కేషమెంట్ బిల్స్ రెండు సంవత్సరాల క్రితమే పాస్ అయి నేటికీ చెలించలేదని సదరు డబ్బులకు గత ఆర్థిక సంవత్సరం లో ఆదాయపు పన్ను సైతం చెల్లించడంజరిగిందన్నారు .ఏపీజీఎల్ఐ, పీఎఫ్ రుణాలుచెల్లింపులు 6 నెలలుగా ఆగిపోయి దాచుకున్న సొమ్మువసరాలకుఉపయోగపడుట లేదన్నారు.11వ పీఆర్సీ బకాయిల చెల్లింపులు ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు.సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగులకు 90 శాతం చెల్లించే సొమ్ము చెల్లిస్తారో లేదో గందరగోళ పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయన్నారు.12వ పీఆర్సీ జులై 2023 నుండి మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలని కానీ కేవలం కమిషన్ నియమించి ఐఆర్ ఊసే లేదన్నారు.స్కూల్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడం తో పాఠశాలలో కరెంట్ బిల్స్ తడిసిమోపిడవుతుందన్నారు.పాఠశాలలకు కరెంట్ లైన్ కనెక్షన్ తొలగిస్తామని విద్యుత్ అధికారులు బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ,ఉద్యోగుల కు చెల్లించవలసిన మొత్తం బకాయిలు వెరసి 30 వేల కోట్ల రూపాయల పైబడి ఉన్నాయన్నారు.కనీసం జీతాలు 1వ తేదీ చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.నవంబర్ చెల్లించాల్సిన నవంబర్ నెల జీతం 8వ తేదీ వచ్చిన 90 శాతం ఉపాధ్యాయ,ఉద్యోగులకు ఇంతవరకు జమకాలేదన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు తోడు జీఓ 117 తో పాఠశాల విద్యారంగం కుదేలయందన్నారు. ఉపాధ్యాయుల,పాఠశాలల మనుగడగకు గొడ్డలి పెట్టుగా ఉన్న జీఓ117రద్దుచేయాలన్నారు. అశాస్త్రీయమైన సిలబస్ తో ఒక ప్రక్క ఉపాధ్యాయులు సతమతంఅవుతూ ఉంటే విద్యాశాఖ అధికారుల నిరంకుశ వైఖరితో విద్యార్థుల ముందు ఉపాధ్యాయులు అవహేళన పడుతున్నారన్నారు. సమావేశ అనంతరంఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివెంకటేశ్వరరావు , ఏపీటీఎఫ్ పొన్నూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎం .వెంకయ్య,మండల పట్టణ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ఎం ఖుద్దుస్ ,జోగేశ్వరరావు రాజా రామాంజనేయులు, రాజేష్,అన్వర్ శ్రీనివాసరావు, వెంకటరత్నం, మురళి, విజయబాబు, నూరుద్దీన్, నరేంద్ర, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 13న పొన్నూరులో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. పొన్నూరు పట్టణ కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ఉ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలలో భాగంగా డిసెంబర్ 13 వ తేదీ ఒక్కరోజు దీక్షను పొన్నూరులో చేపడుతున్నామని ప్రభుత్వం చివరి బాధితునికి చివరి రూపాయితో సహా చెల్లించకుంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఎవరైతే బాధితులకు అండగా ఉంటా మని హామీ ఇస్తారో వారికే రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి కొత్త ప్రభుత్వా న్ని ఎన్ను కొంటామని అన్నారు. నియోజకవర్గంలోని అగ్రిగోల్డ్ బాధి తులు అందరూ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాలలో 32 లక్షల మందిని, 7 వేల కోట్ల రూపాయలు, మన రాష్ట్రంలో 19.52 లక్షల మందిని, 3685 కోట్ల రూపాయలు భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడితే, బాధితులు రోడ్డున పడితే ఏ రాజకీయ పార్టీ నాయకులు పట్టించుకోని పరిస్థితిలో సిపిఐ పార్టీ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాటం కొనసాగిస్తే అప్పుడు రాష్ట్రంలో పర్యటిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే 6 నెలల్లో అగ్రిగోల్డ్ బాధితుల బాధలన్నీ తీర్చేస్తానని హామీ ఇచ్చారన్నారని , కానీ అధికారంలో వచ్చిన తర్వాత అసోసియేషన్ అనేక పోరాటాలు చేస్తే పదివేల రూపాయలు 20 వేల రూపాయలు లోపు డిపాజిట్ల వారికి మాత్రమే నిధులు ఇచ్చి పెద్ద మొత్తంలో కట్టిన డిపాజిటర్లకు మొండి చెయ్యి చూపారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యం వల్ల నష్టపోయిన బాధితులందరకు చివరి రూపాయి వరకు ప్రభుత్వమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబ సభ్యులు మొత్తం కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. నియోజకవర్గంలోని అగ్రిగోల్డ్ బాధితులందరూ నెల 13వ తేదీన జరిగే దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సురేష్, కత్తుల కోటయ్య, బడే సాయి, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి - డిపిఓ కుసుమ శ్రీదేవి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఇటీవల కురిసిన విచాంగ్ తుఫాన్ వర్షాల ప్రభావం వలన గ్రామాల్లో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కుసుమ కుమారి అన్నారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ కార్యదర్శుల ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంటువ్యాధులు, డెంగ్యూ, మలేరియా మొదలగు వ్యాధులు ప్రబలకుండా కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది సమయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు బ్లీచింగ్, సున్నం చల్లాలని సూచించారు. దోమల నివారణకు మురుగుకుంటలలో ఆయిల్ బాల్స్, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయించాలని సూచించారు. గ్రామ ప్రధాన రోడ్ల వెంబడి వ్యర్థాలను వేయకుండా కట్టడి చేయాలని కార్యదర్శులను హెచ్చరించారు. ఆగస్టు 15 నుంచి గ్రామాల్లోని ఇంటి పన్ను తదితర పన్నులను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. తెనాలి డివిజన్ డి ఎల్ పి ఓ స్వరూపారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లాలోని తుఫాను వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు మంగళగిరి నుండి తెనాలి. పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు దుగ్గిరాల మండలంలోని నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది హాజరై. ద్విచక్ర వాహనాలు కారు కార్లు డీజే లతో ఘన స్వాగతం పలికారు .దుగ్గిరాల గ్యాస్ కంపెనీ వద్ద మండల నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చా లను అందించి స్వాగతం పలికారు .దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాకతో మండలంలోని. గ్రామాల నుండి కార్యకర్తలు అభిమానులు పలువురు తెలుగుదేశం పార్టీ జెండాలను చేత పట్టుకుని జై బాబు, జై జై బాబు, జై చంద్రబాబు అంటూ నినాదాలతో, హోరెత్తించారు. మండలంలోని రేవేంద్రపాడు వద్ద పంట నష్టపోయిన రైతులు ఉరిత్రాలతో నిరసన తెలుపుగా చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొని మాట్లాడారు. తదుపరి మోరంపూడి . తుమ్మపూడి మంచికలపూడి దుగ్గిరాల, చింతలపూడి నందివెలుగు మీదుగా తెనాలి వెళ్లారు .చంద్రబాబు కారులో నుంచి బయటకు వచ్చి నాయకులకు అభివాదం చేస్తూ రైతుల సమస్యలను విన్నారు. తుఫాను ప్రభావం వలన పంట నష్టపోయిన వివరాలను చేతికి అంది వచ్చి నేలమట్టమైన వరి కంకులతో ఏ విధంగా నష్టపోయిన విషయాలను వివరించారు .వరితో పాటు నిమ్మ అరటి తదితర వాణిజ్య పంటలు కూడా పూర్తిగా తడిసి ముద్దవ్వడంతో నష్టాలు పాలు అయినామని బోరున చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. తడిసిన పంటలకు సంబంధించి ప్రభుత్వం నమోదు చేయలేదని మంత్రులు, శాసనసభ్యులు నాయకులు పర్యటన ఊసే లేదని చంద్రబాబు నాయుడు వద్ద రైతులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనేని శ్రీ అనిత ,గూడూరు వెంకటరావు జంపాల కుసుమకుమారి, నందిపాటి జోగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్ నాయుడు సీతయ్య, కేసంనేని వాసు బాబు ,ఎన్ రవి, యే మినేని కోటేశ్వరరావు, కాకా బాబు, ఉ న్నం ఝాన్సీ రాణి మహిళలు ,పార్టీ కార్యకర్తలు. రైతులు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం స్పందించే వరకు నిద్ర లేవని ముఖ్యమంత్రి. లిబిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను నష్టం బాధితులకు పరిహారం ప్రకటించే వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం శోచనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్రం రూ 493.60 కోట్లు తక్షణ సహాయం అందించిందని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం తుఫాను బాధితులను పరామర్శించే సమయంలో ఎక్కడా కూడా రైతులకు నష్టం ఎంత అందిస్తామనేది స్పష్టంగా చెప్పలేకపోయారన్నారు దీంతో రైతులలో తీవ్ర ఆవేదన నెలకొని ఉందన్నారు కనీసం కేంద్ర ప్రభుత్వం అందించే ఫసల్ బీమా పథకానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం బీమా సొమ్ము చెల్లించకపోవడం తో రైతు పరిస్థితి అగమ్యగోచరంగా దోచిందన్నారు వచ్చే పంటకు విత్తనాలు సబ్సిడీ కాకుండా నష్టపోయిన పంటకు ఎంత పరిహారం ఇస్తారు తడిచిన ధాన్యాన్ని ఎంత మేర కొనుగోలు చేస్తారు అనేది కూడా చెప్పలేకపోవడం రాష్ట్ర రైతుల దురదృష్టం అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# గుంటూరులో ఓటర్ల అవగాహన కేంద్రం ఏర్పాటు - కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరం లోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు ఈవి ఎం, ఓటర్ వెరిఫికేషన్, పేపర్ ఆడిట్ పై జీఎంసి ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈ.ఆర్.ఓ. కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగరం లోని తూర్పు, పశ్చిమ నియోజకవ ర్గాల ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం), ఓటర్ వెరిఫికేషన్, పేపర్ ఆడిట్ పై అవగాహన కల్గించడానికి జీఎంసి ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్ లోని సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అవగాహన కేంద్రాల్లో శిక్షణ పొందిన సిబ్బంది ఆఫీస్ పని వేళల్లో అందుబాటులో ఉండి ఈవిఎం ద్వారా ఓటు వేయడం, సరి చూసుకోవడం తదితర అంశాల పై అవగాహన కల్గిస్తారని తెలిపారు. పోలింగ్ రోజు ఈవిఎం ద్వారా ఓటు వేయడం పై కన్ఫ్యూజన్ లేకుండా ఉండడానికి అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశామని, కేంద్రాలు ఫిబ్రవరి నెలాఖరు వరకు ఉంటాయని, నగరంలోని రెండు నియోజకవర్గాల ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్లు తమ ఓటుకు సంబంధించిన ఏ సందేహం ఉన్నా తీర్చడానికి వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ని ఏర్పాటు చేశామన్నారు. తూర్పు నియోజకవర్గానికి 0863-2345104, పశ్చిమ నియోజకవర్గానికి 2345105 నంబర్లను ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ఆపరేటర్లను నియమించామన్నారు. ఓటర్లు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 గంటల లోపు ఫోన్ చేసి తమ ఓటుకి సంబంధించి ఏ సందేహం ఉన్నా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ., అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓలు సి.హెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

# గుంటూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 20వ డివిజన్ లోని పీకలవాగు కట్టపై 20 లక్షల రూపాయల తో సి.సి రోడ్డు నిర్మించుటకు స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని 20వ డివిజన్ లోని పీకల వాగు కట్టపై సి.సి రోడ్డు నిర్మించుటకు శంకుస్థాపన చేశామని,ఇప్పటికే సదరు ప్రాంతంలోని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పన్నులు వేయించామని, అంతేకాక త్రాగునీటి పైప్ లైన్లు కూడా వేయించామన్నారు. నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల మత మరియు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహిస్తున్నామని తెలియ చేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగరం లోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి గౌరవ యం.యల్.ఎ లు, యం.యల్.సి లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గేదెల నాగరంగమణి రమేష్, 20వ డివిజన్ వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు కంతేటి శ్యామ్ శేఖర్,ఖాజా మొహిద్దిన్,నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, స్థానిక వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

# అపార నష్టం.. రైతులందరినీ ఆదుకుంటాం : వేణుగోపాల్ రెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో అండగా ఉండి అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, తెనాలి శాసనసభ్యులు అన్నబత్తుని శివకుమార్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి తెనాలి, కొల్లిపర మండలాల్లో మిచాంగ్ తుఫాను వలన కురిసిన భారీ వర్షాలు వలన నీట మునిగిన పంటలను పరిశీలించారు. తొలుత గుంటూరు రూరల్ మండలం పరిధిలోని బుడంపాడు వద్ద డ్రైనేజీ కాలువ వలన గుంటూరు ఛానల్ కు పడిన గండి మరమ్మత్తు పనులను పరిశీలించారు. తెనాలి మండలంలో పెదరావూరు, చినరావూరు, బుర్రిపాలెం, కొల్లిపర మండలం చక్రయపాలెం, జముడుపాలెం, దావులూరు, గ్రామాల్లో నీరు నిలిచిన వరి పొలాలను, తూములూరులో పడిపోయిన అరటి పొలాలను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వరి పంటను సాగు చేసిన రైతులు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం వలన చేతికి వచ్చిన పంట నీట మునిగిందని, కౌలుకు సాగు చేయటం వలన కౌలు, పెట్టుబడి కలిపి ఎకరానికి దాదాపు రూ.80,000 వరకు నష్టం వచ్చిందన్నారు. వరి కంకులు నీటిలో నానటం వలన మొలకలు వచ్చి సగానికి సగం కూడ దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి పొలంలో ఉన్న నీటిని వేగవంతంగా తరలించేదుకు చర్యలు తీసుకోవటం వలన కొంత మేర ఉపసమనం కలిగే అవకాశం ఉందన్నారు. చిన్నరావూరు వద్ద రైల్వే స్థలంలో డ్రైనేజీ కాల్వ ఉండటం వలన రైల్వే శాఖ అనుమతి లేక కాలువ పూడిక తీయటం కుదరక పోలాల్లో వర్షానికి నీరు చేరుతుందని తెలిపారు. అదే విధంగా గతంలో ఇక్కడ ఉన్న రైల్వే గేటును మూసివేయటం ద్వారా రైతులు వాహనాలు పొలాలు వద్దకు రాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రైతులు తెలిపిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి డివిజన్ రైల్వే మేనేజరుతో ఫోన్ లో మాట్లడి డ్రైనేజీ కాలువ పూడకతీత పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రైనేజీ కాలువ పూడికతీతకు రైల్వే శాఖ నుంచి ప్రత్యేకంగా ఒకరిని నియమిస్తామని డీఆర్ఎం తెలిపారని, సబ్ కలెక్టర్ సంబంధిత అధికారిని సమన్వయం చేసుకొని వెంటనే డ్రైనేజీ కాలువ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ శివరామిరెడ్డి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, తెనాలి తహశీల్దారు రవిబాబు, కొల్లిపర తహశీల్దారు నాంచరయ్య, తెనాలి ఎంపీపీ ధర్మరాజు చెన్నకేశవులు, ఇరిగేషన్, పంచాయితీ రాజ్,వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# డా జి. విశ్వనాథన్ 85వ జన్మదిన వేడుకలు




తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ డా॥ఎం జి. విశ్వనాథన్ 85వ జన్మదిన వేడుకలు శుక్రవారం విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చూసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం చేసారు. అంతే కాకుండా విఐటి-ఏపి విశ్వవిద్యాలయం దత్తత గ్రామాలలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ఎక్సమ్ ప్యా డ్స్, జామెట్రీ బాక్స్ లను ప్రదానం చేసారు. ఈ రక్తదాన శిబిరాన్ని డాక్టర్. ఎస్వీ కోట రెడ్డి - ఉప కులపతి -వి ఐ టి - ఏ.పి యూనివర్సిటీ, డాక్టర్.వై. కిరణ్ కుమార్ - సూపరింటెండెంట్ గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్.వై.కిరణ్ కుమార్ - సూపరింటెండెంట్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాట్లాడుతూ అనేక మంది ప్రాణాలను కాపాడడంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మరిన్ని రక్తదాన శిబిరాల ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యార్థులు మరియు సిబ్బంది నుండి వచ్చినఉత్సాహభరితమైన స్పందన పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి వీఐటీ-ఏపీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ VIT-AP విద్యార్థులు మరియు సిబ్బంది నుండి వచ్చిన రక్తదానం స్పందన శిబిరం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల లో చాలా మంది పేద రోగుల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. VIT-AP విశ్వవిద్యాలయం, Dr.G. విశ్వనాథన్ -వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ - VIT, నేతృత్వంలో సమాజ శ్రేయస్సుకు తోడ్పడటానికి మరియు సామాజిక బాధ్యత పెంపొందించడానికి మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీఐటీ-ఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ ఖదీర్ పాషా, విద్యార్థి సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ కే. సురేష్కుమార్, వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) గుంటూరు, ఇంద్రగంటి సత్యనారాయణ శర్మ- డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ (డబ్ల్యూబీఓ ఆపరేషన్స్) హెచ్ఎడీఎఫ్సీ బ్యాంక్, విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 150 ఫోన్లు అందించిన ఎస్పీ



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లాలో మొబైల్ ఫోన్ల రికవరీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సుమారు రూ.40 లక్షల విలువ చేసే 150 వివిధ బ్రాండెడ్ కంపెనీల మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసినారు. గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారికి శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి సంబంధించిన వాట్సప్ నెంబర్ 8688831574 ను జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ అప్లికేషన్ సేవలు భేషరతుగా మరియు ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండానే భారీగా మొబైల్ ఫోన్లు వివిధ రాష్ట్రాల నుండి తెప్పించి సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అంద చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి ఎక్కువగా మొబైల్స్ తెప్పించి సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అప్పగించినట్లు తెలిపారు. సెల్ ఫోన్ తీసుకున్న బాధితుల్లో కొంతమంది గుంటూరు జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. సెల్ ఫోన్లు తీసుకున్న వారు మాట్లాడుతూ సెల్ ఫోన్లకు సంబంధించిన వాట్సప్ నెంబర్ మెసేజ్ పెట్టానని వెంటనే గుంటూరు ఐటీ కోర్ టీం సభ్యులు నా యొక్క ఫోన్ గుర్తించి, ఈరోజు నాకు అందించారని అందుకు నోడల్ అధికారిగా వున్న సుప్రజ, మరియు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాల సుబ్రమణ్యం, ఆర్ ఐ రాజారావు, ఐ.టి కోర్ ఎస్సై శ్రీనాథ్, ఎయస్ఐ రాందాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కరిముల్లా, రమేష్, మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడేపల్లిలో దారుణం..మద్యం మత్తులో బ్లేడ్ తో వ్యక్తిపై దాడి

తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లిలో శుక్రవారం దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో బ్లేడ్ తో దాడి చేయడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమించటంతో అతనినీ విజయవాడ ఆస్పత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. బుజ్జి అనే వివాహిత తాడేపల్లి లో అద్దెకు ఉంటున్న ఇంటికి వచ్చి బట్టలు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా విజయవాడ కు చెందిన కిరణ్ అనే వ్యక్తి అక్కడికి వచ్చాడు. ఈ సందర్భంగా కిరణ్ అనే వ్యక్తికి వివాహిత బుజ్జి భర్త తిరుపతి రావు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. బుజ్జి భర్త తిరుపతిరావు పై సడన్ గా కిరణ్ పదునైన బ్లేడ్ తో దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం అతనిని ఆస్పత్రికి తరలించారు. దాడిలో తిరుపతిరావు మెడకు బ్లేడుతో తీవ్ర గాయాలు కాగా రక్తం చింది తీవ్ర రక్తస్రావం అయింది. అతని పరిస్థితి విషమించటంతో అతని విజయవాడలోని ఆసుపత్రికి తరలించారు. భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి వచ్చి గంజాయి బ్యాచ్ ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని వారిని గుర్తించడం కూడా కష్టంగా ఉందని తాడేపల్లి సిఐ మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగ కుండా ప్రత్యేకంగా పోలీసులనిఘా ఏర్పాటు చేస్తామని సిఐ తెలిపారు.

## 14న నరసరావుపేటకు చంద్రబాబు

### స్థలం పరిశీలనలో స్థానిక నాయకులు



నరసరావుపేట మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీన ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసరావుపేట రానున్నారు. రిమాండ్ నుంచి బెయిల్ పై విడుదలైన తరువాత జరుగుతున్న పర్యటన కావడం వల్ల ప్రత్యేకత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వేల్పుల సింహాద్రియాదవ్, నల్లపాటి రాము, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కొల్లి బ్రహ్మయ్య,కడియం కోటి సుబ్బారావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు, కుమ్మేత కోటిరెడ్డి, చింతిరాల బాలు, కొర్నేపాటి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

### విచ్చలవిడిగా వైసీపీ అక్రమ దందాలు

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈ మేరకు ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఏర్పడిన మిచౌంగు తుఫాన్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు అయిందన్నారు. రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించిందన్నారు. తుఫాన్ నుండి పంటలను రక్షించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం కాలయాపన విధానం సరైంది కాదని, తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే తప్పు చేసిన ప్రభుత్వ అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. వైసీపీ పార్టీ అండ చూసుకొని కొందరు అధికారులు పేట్రేగి పోతున్నారని అది సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల అవసరాలకు తగినట్లుగా సక్రమంగా పని చేయాలన్నారు. ఒంటెద్దు పోకడలకు పోతే రాబోయే రోజుల్లో నష్టపోక తప్పదన్నారు. తెలంగాణలో మాదిరిగానే ఏపీలో కూడా ఫలితాలు పునరావృతం అయితాయని స్పష్టం చేశారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అన్నారు. వైసీపీ పాలనలో చేసిన అక్రమాలను బయటకు తీసి తగిన బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావటం లేదని. జగన్మోహన్ రెడ్డి తాత రాజా రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో, అదేవిధంగా నియోజకవర్గంలో వైసీపీ మాఫియా రాజ్యమేలుతుందన్నారు. ఎవరిని వదిలిపెట్టకుండా ప్రతి ఒక్కరిని ఈ మాఫియా పట్టి పీడుస్తుందన్నారు.మాచెర్ల గుంటూరు ప్రధాన రహదారి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారైందన్నారు. ప్రభుత్వ భూములకు కాదు, ప్రైవేట్ ఆస్తులకు



కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ఉందని, పరిశ్రమల రంగం కుదేలు అయిపోయిందని వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి తీసుకురాలేదన్నారు. కాగా ఉన్న పరిశ్రమలను ముఖ్యమంత్రి ధన దాహానికి బలై ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయి అన్నారు. మరో మూడు నెలలలో వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పడతారని, నారాచంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసి టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. టీడీపీ, జనసేన పార్టీల సమన్వయంతో వైసీపీ కి డిపాజిట్లు కూడా రావు అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి తురక వీరస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, పనితి రవి, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అమీర్ అలీ, టీడీపీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్త నుండి నియోజకవర్గ సమన్వయకర్త వరకు....కేరాఫ్ కటికం అంకారావు

-కార్యకర్త నుండి నియోజకవర్గ సమన్వయకర్త వరకు
-నిత్యం ప్రజా జీవితంలో ముందుకు సాగుతున్న కటికం అంకారావు



గురజాల, మేజర్‌న్యూస్: జనసేనాని ఆశయ సాధనలో నడుస్తూ ఎంతోమందికి యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారు గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు. 2015లో జనసేన పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరి నేడు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టే వరకు ఆయన రాజకీయ ప్రస్థానం ఎంతోమందికి యువతకు ఆదర్శం. పార్టీ తరపున ఆయన చేసిన ర్యాలీలు, ధర్నాలు రాస్తారోకోలు,ఆమరణ నిరాహార దీక్షలు, పల్నాడు ప్రాంతంలో అందరికీ తెలిసిందే. మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో మనిషా అనే ఐదు సంవత్సరాలు చిన్నారి అత్యాచారం గావించబడి చనిపోతే ఆ కుటుంబానికి అండగా ఆమర నిరాహారదీక్ష చేసి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఐదు లక్షల ఎక్స్గ్రేసియా ఇప్పించి ప్రజల మన్నలను పొందారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి! అనే కార్యక్రమం ద్వారా పల్నాడు ప్రాంతంలో ఎంతోమందికి రక్తదానం చేపించారు. ఆయన స్వయంగా 18 సార్లు బ్లడ్ డొనేట్ చేశారు. కరోనా విపత్కర పరిస్థితిలో రెండుసార్లు కరోనా బారిన పడి, గురజాల పట్టణంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు, కూరగాయలు, ఆర్థిక సహాయ సహాయసహకారాలు అందచేశారు. దుర్గి మండలం ధర్వవరం గ్రామంలో తిరుణాల సందర్భంగా ఏర్పడిన ఒక గొడవలో 34 మంది పై పోలీసు వారు కేసు పెడితే సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారందరికీ న్యాయం చేయటంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పోలీసు వారి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్య క్రమాలను మెచ్చి 2017లో అఖిలభారత కన్నెగంటి హనుమంతు సేవాసంఘం జిల్లా అధ్యక్షులుగా, 2018లో ఎంతో ప్రతిష్ఠాత్మక మైన కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2020లో కాపు యువసేనజిల్లా అధ్యక్షునిగా, 2021లో



అఖిలభారత చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షునిగా సేవలు అందిస్తూ జనసేన జిల్లా కార్యవర్గంలో స్థానం పొంది, వెనకబడిన పల్నాడు ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలని పల్నాడు జిల్లా సాధన జేఏసీలో ప్రధాన కార్యదర్శిగా ఆయన పనిచేస్తూ, నేడు నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యతలు అందుకున్నారు. అనతికాలంలోనే అంచలంచలుగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమంది యువతకి స్ఫూర్తి. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ,శాసనసభ్యులపై అభివృద్ధిపై సవాల్ విసిరి, ప్రభుత్వ బంగ్లాలో చర్చ జరిపి శభాష్ అనిపించుకున్నారు. మాటలు తూటాల్లా పేల్చే ఆయన రాజకీయ ప్రస్థానం మరెంతో ముందుకు వెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలన



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట మండలంలో పమిడిమర్రు, కొండకావూరు, ఉప్పలపాడు, దొండపాడు గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న, వరి, మొక్కజొన్న, సెనగ పత్తి, మిర్చి, పంటలని రెవెన్యూ, వ్యవసాయ &ఇరిగేషన్ అధికారులతో కలిసి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాస్‌రెడ్డి శుక్ర వారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట నియోజక వర్గంలోని మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నీటిలో మునిగిన పొలాలను అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి రావాల్సిన పంట నష్టపరిహారం వచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి తగిన న్యాయం చేస్తాను అని అక్కడ రైతులతో హామీ ఇచ్చారు. అదేవిధంగా జరిగిన పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి, నివేదిక పంపి రైతులను తక్షణమే ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ ,వ్యవసాయ ఏడీలు, ఏవోలు, హార్టికల్చర్ అధికారులు,అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది మండల పార్టీ ముఖ్యనాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల సొసైటీ అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ సభ్యులు, వివిధ హోదాలో ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు, పెద్ద ఎత్తున వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లిలో షాదీఖానాను ప్రారంభిస్తున్న దృశ్యాలు









## ఓబీసీ మహిళా మండలి నూతన కమిటీల నియామకం

మాచర్ల, మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ఓ బి సి కార్యాలయంలో ఓబీసీ పల్నాడు మహిళా అధ్యక్షురాలు గుంజర్ల ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఓబీసీ నాయకుల నూతన కమిటీల నియామకం శుక్రవారం జరిగింది. నూతన కమిటీ సభ్యులకు ఆమె నియామక పత్రాలను అందజేశారు. ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతిమహిళ హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. గురజాల నియోజకవర్గం అధ్యక్షురాలిగా బత్తుల విజయ, మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్. నజీర్ భాష, పట్టణ అధ్యక్షుడిగా వేముల బాలకృష్ణ, మండల అధ్యక్షురాలుగా దోమతోటి కృష్ణకుమారిని నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నిటి భవాని, మొగిలి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదనను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం



మంగళగిరి, మేజర్ న్యూస్: అగ్రిగోల్డ్ బాధితులు ఆవేదనను పట్టించుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కుతూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడని, అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సత్యాగ్రహ దీక్షను శుక్రవారం ముప్పాళ్ళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి వారం రోజుల్లో 1182 కోట్ల రూపాయలను ఆరు నెలల్లో మిగిలిన వారందరికీ వడ్డీతో సహా ఇస్తానని కోర్టు సంగతి యాజమాన్యం సంగతి నేను చూసుకుంటానని చెప్పి మాట తప్పి మడం తప్పారని ముప్పాళ్ళ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక మోసపూరిత వాగ్దానాలతో అందరినీ మోసం చేస్తూ అగ్రిగోల్డ్ బాధితులను కూడా మోసం చేస్తూ వచ్చారని వారు మండపడ్డారు. ఎన్నికల ప్రచార సభల్లో నేను విన్నాను నేను ఉన్నాను అని పలు సందర్భాలలో పదేపదే చెబుతూ అగ్రిగోల్డ్ బాధితులకు చెప్పిన ముఖ్యమంత్రి గత నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకపోవడం లేదని ప్రభుత్వంపై నమ్మకం సడలి బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వానికి పట్టినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. పిల్లల్ని చదివించుకోలేక, పెళ్లిళ్లు చేయలేక కుటుంబ పోషణ భారమై ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నాయి. ఆ కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయాయని ముప్పాళ్ళ ఆవేదన చెందారు. 20 వేల లోపు వారికి 906 కోట్ల రూపాయలు పది లక్షల లోపు బాధితులకు రెండు విడతలగా, బాధితుల బాండ్లను నమోదు చేయడం జరిగింది. మీరు ప్రభుత్వం ఏర్పాటు చేశారంటే దానికి కారణం అగ్రిగోల్డ్ బాధితుల లక్షల ఓట్లు కీలకమని మీకు కూడా తెలుసు, కానీ అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదనను అర్థం చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ తత్వంతో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా రాష్ట్ర ముఖ్యమంత్రి పబ్బం గడుపుతున్నా డని, 40 లక్షల మంది ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు జరగబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లు మాని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో అగ్రిగోల్డ్ బాధితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ముప్పాళ్ళ హెచ్చరిం చారు.

**సత్యాగ్రహ దీక్షలకు సిపిఎం, టిడిపి సంఘీభావం**

డిసెంబర్ 28, 29 తేదీలలో ఆత్మహత్యలు అసహజ మరణాలకు గుండెపోటుకు గురై మరణించిన బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి 30 గంటల విమోచన దీక్షలను విజయవాడ ధర్నా చౌక్ లో చేపట్టడం జరుగుతుందని. ఈ దీక్షలో బాధితులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ముప్పాళ్ళ పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఈ దీక్షలను ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ , మహిళా ఏరియా కార్యదర్శి గుడిమెట్ల శివకుమారి, మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు కోట లలిత పద్మిని దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ దీక్షలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, చక్రధర బాబు, పీ కృష్ణ, గౌరీ శంకర్, భాస్కరరావు, వై శివయ్య, రజనీ బాల, అన్నవరపు ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వరరావు, వెంకట్ రెడ్డి, జాలాది జాన్ బాబు, తుడిమెళ్ళ వెంకటయ్య, చిన్ని సత్యనారాయణ, ఎస్.కె కరీముల్లా, జవ్వాది సాంబశివరావు తదితరులు కూర్చున్నారు. సిపిఎం నాయకులు జేవీ రాఘవులు, ఫకీరయ్య, ఎస్ఎస్ చేంగాయ్య, గని, కమలాకర్, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, తోటా పార్థసారథి, కనికల్ల చిరంజీవి, కారంపూడి అంకమ్మరావు, గోసాల రాఘవ, పడవల మహేష్, తదితరులు సంఘీభావం తెలియజేశారు.

# లిఅహంకారంతో విర్రవీగే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు - కోవెలమూడి, బోనబోయిన



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజలు తమ జీవన ప్రమాణాలు మెరుగుపరచుతారనే ఆకాంక్షతో అధికారన్నీ అప్పగిస్తే, వాటిని గాలికి వదిలేసి అహంకారంతో విర్రవీగేవారికి తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని రేపు ఇది ఆంధ్రప్రదేశ్ లో రిపీట్ అవ్వబోతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు 43వ డివిజన్ లోని సుగాలి కాలనీ లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు కు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై గుర్రుగా ఉన్నారని, సంక్షేమం పేరుతో ప్రజలను మోసగిస్తున్న అతని బుద్ధిని ప్రజలు పసిగట్టారని, కుడిచేతితో ఇచ్చి, ఎడమ చేతితో లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తుఫాన్ తో ప్రజలు, రైతులు నష్టపోతే ఈ జగన్ రెడ్డి ముసుగుతన్ని నిద్రపోయాడని, ఈ రోజు చంద్రబాబు రైతులను పరమ ర్శకు బయల్దేరితే, హడావుడిగా ఆగమేఘ నాల మీద పర్యటనకు బయల్దేరాడని నువ్వు ఎంత నటించిన ప్రజలు జగన్ రెడ్డిని నమ్మరని వారు హెచ్చరిం చారు. ఈ కార్యాక్రమంలో జమ్ముల వీరాంజనేయు లు, కొమ్మినేని కోటేశ్వరా వు, మద్దిరాల మ్యాని,మానం పద్మ శ్రీ, నెల్లూరి సాయి కృష్ణ, ఉమ్లా నాయక్, మట్టిపూడి శివన్నారాయణ, శివ బ్రహ్మం, కిలారి ఆదినారా యణ, హోరి జా నాయక్,పేరయ్య, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెదరావూరులో గాంధీజీ పాల్గొన్న సన్నివేశాల చిత్రీకరణ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: 'బాబూజీ 'చిత్రంలో మహాత్మా గాంధీ పాల్గొన్న సన్నివేశాలను రూరల్ మండలం పెదరావూరు స్టూడియోలో దర్శకుడు దిలీప్ రాజా శుక్రవారం చిత్రీకరించారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర సంగ్రామానికి ప్రతి భారతీయుడి ప్రాణాలను అంకితం చేయాలి. వందేమాతరం అంటూ గాంధీజీ చెపుతున్న సంభాషణలను చిత్రీకరిస్తున్న ట్లుగా స్తానిక విలేకరులకు దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.గాంధీజీ దగ్గర స్వాతంత్ర ఉద్యమంలో బాబూ జగజ్జీవన్ రామ్ శిష్యరికం చేసిన సన్నివేశాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్రను "బాబూజీ " టైటిల్ తో బయోపిక్ గా తెనాలి పరిసర ప్రాంతాల్లో రూపొందిస్తున్న విషయం తెలిసిందే గాంధీజీ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కారాగారంకు వెళ్లగా జగజ్జీవన్ రామ్ కూడా జైలుజీవితం గడిపిన సన్నివేశాలను ఇప్పటికే చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.జగజ్జీవన్ రామ్ ను స్వాతంత్ర ఉద్యమంలోకి సుభాష్ చంద్ర బోస్ తీసుకువచ్చిన సంఘటన అలాగే భగత్ సింగ్ కు ఉరిశిక్ష పడిన అనంతరం తల్లి జైలులో కలిసే సన్నివేశాలు 'బాబూజి ' చిత్రం లో ఎంతో కీలకమని దిలీప్ రాజా వివరించారు.గాంధీజీ పాత్రను కేఆర్. డి. షెట్టి పోషిస్తుండగా లాల్ బహదూర్ శాస్త్రి పాత్రలో ఉత్తర ప్రదేశ్ నటుడు అమీర్ చోద్రీ, జగజ్జీవన్ రామ్‌గా మిలటరీ ప్రసాద్,గాంధీజీ వెంట నిరంతరం ఉండే శిష్యురాలు ',మను ' పాత్రలో పూజా కటారి ,గూడెం పెద్దగా చదలవాడ హరిబాబు నటిస్తున్నారు. కెమెరా వంశీ,ఎడిటర్ నందమూరి హరి,నిర్మాత ఆలూరి సుందర రామయ్య కాగా కథ,మాటలు,స్క్రీన్ ప్లే,దర్శకత్వం దిలీప్ రాజా.

# నేడు విద్యుత్ నిలిపివేత

తెనాలి,మేజర్ న్యూస్:నేడు తెనాలిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా తెనాలి రూరల్,పట్టణ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏపిసిపిడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కావున విద్యుత్ అధికారులకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసి రాజకుమారి కోరారు. గుంటూరు రూరల్ మండలం వెంగళయపాలెం, చల్లవారిపాలెం గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. సచివాలయం సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. డిసెంబర్ 15 నుంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సుజాత, ఎంపీడీవో ఆదినారాయణ రావు, ఈవో పి ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచులు నల్లపాటి లలిత కుమారి, ఆరుదల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో క్యాప్ మరియు ఓ ఎస్ ఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆదినారాయణరావు నిర్వహించారు. కార్యక్రమంలో డిపిఆర్సి విభాగం అధికారి నిరంజన్ రావు, ఈవో పీ ఆర్ డి శ్రీనివాసరావు, గ్రేడ్ %శ్రీ –×ు% గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ ఫ్యామిలీ మ్యాపింగ్ తో ఆరోగ్య శ్రీ కష్టాలు

మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్ద సచివాలయాల పరిధిలో హౌస్ మ్యాపింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అసలు వాలంటీర్లు సమస్య తెలపారు... బహిర్గతం అయితే తప్ప పరిష్కారం చేయాని పరిస్దితులు కొందరూ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల వద్ద నెలకొంది. హౌస్ మ్యాపింగ్ కష్టాలు బహిర్గతం కాని పరిస్దితులు ఉన్నాయి. గతంలో హౌస్ మ్యాపింగ్ చేసిన కొందరూ ఉద్యోగులు ఒక ఇంటి నలుగురు ఉంటే ముగ్గురిని మాత్రమే ఓ ఫ్యామిలీగా మ్యాపింగ్ చేసి అదే ఇంటిలో మిగిలిన ఒకరిని ప్రత్యేకంగా మ్యాపింగ్ చేశారు. తద్వార ఆరోగ్య శ్రీ కార్డులో ఒకే కుటుంబంలో ఉన్న ఫ్యామీలీ మ్యాపింగ్ కాని వారి పేర్లు నమోదు కావటం లేదు. ఏదైన అత్యవసరం అయితే ఎవరూ బాధ్యత వహిస్తారు . సింగల్ హౌస్ మ్యాపింగ్ అయిన వారి వివరాలు వాలంటీర్లు సచివాలయంకు మేర్జింగ్ పక్రీయ నిమిత్తం అందచేయని పరిస్దితి నెలకొంది. కార్పొరేషన్ పరిధిలో ఒకే కుటుంబంలో ఉంటూ ప్రత్యేకంగా నమోదు కాబడిన సింగల్ హౌస్ మ్యాపింగ్ బాధితులు ఎంత మంది రికార్డులలో ఉన్నారో అనేది అధికార యంత్రాంగం పరిశీలన చేయాలి. హౌస్ ఫ్యామీలీ మ్యాపింగ్ మేర్జింగ్ చేసే పక్రియ చేపట్టేది ఎవరు? వాలంటీర్లు సింగల్ మ్యాపింగ్ ఉన్న వారికి సమాచారం ఇవ్వారు. సచివాలయం డేటా రికార్డులలో కుటుంబీకుని వినియోగించే ఫోన్ నెంబర్లు నమోదు చేయారు. కుటుంబ సభ్యులు వినియోగించే ఫోన్ నెంబర్లు కాకుండా ఇతరుల ఫోన్ నెంబర్ల సచివాలయ రికార్డులలో ఎక్కువగా నమోదు కావటం గమనార్హం. సచివాలయ డేటా రికార్డులలో అసలు కుటుంబ యాజమాని ఫోన్ నెంబర్ మార్పు ఎందుకు కావటం లేదు. మార్పు చేర్పులకు అవకాశం చూపాల్సిన బాధ్యత ఎవరిది ? నగరపాలక సంస్ద అధికార యంత్రాంగం సచివాలయ రికార్డులలో కుటుంబీకుల ఫోన్ నెంబర్లు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, సింగల్ హౌస్ మ్యాపింగ్ ఉన్న వారిని గుర్తించి, వెంటనే ఫ్యామీల్ మేర్జ్ పక్రియ తర్వితగతిన నిర్వహించాలి. తద్వార ఆరోగ్య శ్రీ కార్డులో పేరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.

# నేడు మండలంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పర్యటన



పెదకాకాని మేజర్ న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన రాష్ట్రంలో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడింది. తుఫాన్ ప్రభావం వలన పెదకాకాని మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు ది. 09.12.2023 శనివారం ఉదయం 8.00 ని. లకు వెంకటకృష్ణాపురం , ఉదయం 8.30గం. లకు ఉప్పలపాడు , 9.00 గం. లకు పెదకాకాని 9.30 గం. లకు వెనిగండ్ల గ్రామాల్లోని పొలాలను పరిశీలిస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి ఓ ప్రకటనలో తెలిపారు